క్లుప్తంగా

జాబ్‌మేళాలో 32 మంది ఎంపిక



జాబ్‌మేళాలో ఎంపికైన అభ్యర్థులు

పుత్తూరు రూరల్: స్థానిక శ్రీవిద్య డిగ్రీ కళాశాలలో శనివారం మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన జాబ్‌మేళాలో 32 మంది ఎంపికైనట్లు చిత్తూరు జిల్లా ప్లేస్‌మెంట్ ఆఫీసర్ పి.వెంకటప్రసాద్ తెలిపారు. అసెంచర్, ఐసీసీ బ్యాంకు హెచ్‌ఆర్ మేనేజర్లు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఉమామహేశ్వర్, ప్రిన్సిపాల్స్ మాణిక్యం, రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం మహా గొప్పది



వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో అన్నదానం చేపడుతున్న అధికారులు

కార్వేటినగరం: అన్నిదానాల కన్నా అన్నదానం గొప్పదని టీటీడీ ఆలయ అధికారి సురేష్‌కుమార్ అన్నారు. శనివారం రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో గంగాధరనెల్లూరు మండలానికి చెందిన దాత దీపక్‌కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి మాట్లాడుతూ అన్నిదానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని అలాంటి సేవలు అందించే వారికి స్వామివారి అభయం ఎప్పుడూ ఉంటుందన్నారు. టీటీడీ అనుసంధాన ఆలయాల్లో ఒక్కటైన వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో ప్రతి శనివారం జరిగే అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి పేదలకు అన్నదానం చేపట్టి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీటీడీ ఆలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

యోగిబాబుతో నగరి ఫొటోగ్రాఫర్లు



నటుడు యోగిబాబును కలిసిన ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు

నగరి: ప్రముఖ తమిళ హాస్య నటుడు యోగిబాబుకు నగరి ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ సభ్యులు శనివారం చెన్నైలో ఆయన నివాసంలో కలిశారు. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. హీరో ప్రభాస్‌తో కలిసి నటించే తెలుగు చిత్రం ద్వారా తెలుగు సినిమా రంగంలోకి అడుగు పెడుతున్నట్లు యోగిబాబు వారికి తెలియజేశారు.

వైభవంగా ఆండాళ్ తిరువాడిపుర ఉత్సవాలు



నారాయణవనం: శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఆండాళ్ తిరువాడిపుర ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. పది రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించారు. ఉదయం నిత్యపూజా కార్యక్రమాలను పూర్తి చేశారు. ఆండాళ్ అమ్మవారికి అభిషేకపూజలు, అలంకరణలు చేశారు. తిరువాడిపుర ఉత్సవాల చివరి రోజు కావడంతో సాయంత్రం సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆండాళ్ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామిని పల్లకిపై కొలువుదీర్చి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఉత్సవర్లకు ఆస్థానం నిర్వహించి, ధూప దీప నైవేద్యాలను సమర్పించారు.

వేడుకగా గ్రామోత్సవం



విశేషాలంకరణలో అమ్మవారు

పిచ్చాటూరు: పిచ్చాటూరు శ్రీధర్మరాజుల స్వామి ఆలయ తిరునాళ్లలో భాగంగా రెండవ రోజు శని వారం సాయంత్రం శ్రీద్రౌపదీదేవి అమ్మవారి ఊరేగింపు వైభవంగా జరిగింది. సాయంత్రం శ్రీద్రౌపదీ అమ్మవారి ఉత్సవమూర్తికి ప్రత్యేక అభిషేకపూజలు, అలంకరణలు చేశారు. అనంతరం ట్రాక్టర్‌పై అమ్మవారి ప్రతిమను కొలువుదీర్చి పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులతో భక్తులు నీరాజనాలు పలికారు. ఏర్పాట్లను సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి పర్యవేక్షించారు. ఆదివారం బకాసుర వధ ఘట్టం నిర్వహించనున్నట్లు సర్పంచ్ వెల్లడించారు.

జోరుగా ఖరీఫ్ సాగు

- వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం
- ఆర్బీకే కేంద్రాల ద్వారా రైతులకు రాయితీపై ఎరువులు, విత్తనాలు
- సాగు చేసిన పంటల వివరాలు ఈ-క్రాప్‌లో నమోదు
- సాధారణ సాగును అధిగమించేందుకు ప్రణాళికలు



పుత్తూరులో సాగు చేసిన వేరుశనగ పంట

పుత్తూరు రూరల్: పుత్తూరు వ్యవసాయ డివిజన్‌లో ఆశించినస్థాయిలో వర్షాలు కురువడంతో ఖరీఫ్ సాగుపై రైతన్నలు దృష్టి సారించారు. పుత్తూరు వ్యవసాయ డివిజన్ పరిధిలో గత మూడు నెలల్లో సాధారణ వర్షపాతం కంటే అధికంగానే వర్షాలు కురిశాయి. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం సకాలంలో ఎరువులు, విత్తనాలను పంపిణీ చేయడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. జూలై మాసంలో వర్షాలు కురుస్తుడడంతో వ్యవసాయం ఊపందుకుంది. రాష్ట్రప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న విషయం విదితమే. బడ్జెట్‌లో కూడా వ్యవసాయ రంగానికి ఎక్కువ నిధులు కేటాయించి అన్నదాతలకు అండగా నిలుస్తోంది.

పంట నష్టపోతే తక్షణమే పరిహారం..

ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి పంచాయతీలో కూడా రైతుభరోసా కేంద్రాలు(ఆర్బీకే)ను ఏర్పాటు చేసి రైతులకు స్థానికంగా ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ యంత్ర పరికాలను అందుబాటులోకి తెచ్చింది. అలాగే తద్వారా రైతులు వారి ఊర్లలోనే పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలను సబ్సిడీపై కొనుగోలు చేస్తున్నారు. అలాగే సాగు చేసిన పంటల వివరాలను ఈ-క్రాప్‌లో నమోదు చేస్తున్నారు. ఒకవేళ ప్రకృతి కారణంగా పంటలు నష్టపోతే తక్షణమే నష్టపరిహారం అందించి ఆదుకుంటోంది. కస్టమ్ హైరింగ్ కేంద్రాలు (సీహెచ్‌పీ) ఏర్పాటు, బిందుసేద్యం వంటి పలు పథకాల ద్వారా ప్రభుత్వం రైతన్నలకు చేయూత ఇస్తోంది. దీంతో రైతులు పంటల సాగుకు ఆసక్తి చూపుతున్నారు. పుత్తూరు వ్యవసాయ డివిజన్ పరిధిలో పుత్తూరు, నారాయణవనం, వడమాలపేట, రామచంద్రాపురం మండలాలు ఉన్నాయి. డివిజన్ పరిధిలో ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు సాధారణంగా 904 హెక్టార్లలో అవుతుంది. ఇప్పటివరకు 486 హెక్టార్లలో సాగైంది. వేరుశనగ 704 హెక్టార్లకు గాను 398 హెక్టార్లలో సాగు చేశారు. దీంతో ఈ జూలై నెలాఖరుకు సాధారణ సాగును రైతులు అధిగమించడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

ప్రభుత్వం అందించిన సాయం

ఎరువులు –	107.7 మెట్రిక్ టన్నులు
వేరుశనగ –	విత్తనాలు 600 క్వింటాళ్లు
జనుము –	240 క్వింటాళ్లు
జీలుగ –	100 క్వింటాళ్లు

జాగ్రత్తలు తీసుకోవాలి..



పంటను చీడపీడల నుంచి రక్షించుకునేందుకు క్రిమిసంహారక మందుల వినియోగం తప్పనిసరి అయింది. వాటిని వినియోగించే సమయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యవసాయ అధికారుల సూచనల మేరకే మందులు వాడాలి. డివిజన్‌లో పరిధిలో వేరుశగన 600 క్వింటాళ్లు, జనుము 240 క్వింటాళ్లు, జీలుగ 100 క్వింటాళ్ల విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ఖరీఫ్ సీజన్‌లో వరి, వేరుశనగ పంటల సాధారణ సాగును తప్పకుండా అధిగమిస్తాం.

– ఆర్.రమేష్‌రాజు, ఏడీఏ పుత్తూరు

పుత్తూరు డివిజన్‌లో ఖరీఫ్ సాగు వివరాలు (హెక్టార్లలో)

మండలం పేరు	వరి సాధారణం	ప్రస్తుత సాగు	వేరుశనగ సాధారణం	ప్రస్తుత సాగు	చెరకు సాధారణం	ప్రస్తుత సాగు
పుత్తూరు	118	77	73	43	217	172
వడమాలపేట	203	153	257	78	154	105
నారాయణవనం	152	48	52	52	289	152
రామచంద్రాపురం	431	226	322	225	569	256
మొత్తం	904	486	704	398	1,229	685

పుత్తూరు డివిజన్‌లో కురిసిన వర్షపాత వివరాలు: మిల్లి మీటర్లలో

మండలం పేరు	ఏప్రిల్		మే		జూన్	
	సాధారణ వర్షపాతం	కురిసిన వర్షపాతం	సాధారణ వర్షపాతం	కురిసిన వర్షపాతం	సాధారణ వర్షపాతం	కురిసిన వర్షపాతం
పుత్తూరు	20.8	72.6	68.4	142.0	83.7	80.0
వడమాలపేట	19.5	34.4	67.9	103.0	69.0	45.0
ఎన్.వనం	17.0	96.0	56.2	104.2	84.6	113.4
ఆర్‌సీ పురం	13.7	14.6	57.3	137.8	68.4	48.2
మొత్తం	71.0	217.6	249.8	487.0	305.7	286-6

రెండో సెమిస్టర్ పాఠ్యపుస్తకాల పంపిణీ



గేట్ పుత్తూరులో పుస్తకాలను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ రాజేశ్వరి

పుత్తూరు రూరల్: ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను అందిపుచ్చుకుని మంచి మార్కులతో ప్రతి ఒక్కరూ ఫస్ట్‌క్లాస్‌లో పాస్ అవ్వాలని మున్సిపల్ చైర్మన్ ఏ.హరి విద్యార్థులకు సూచించారు. శనివారం స్థానిక మెయిన్ స్కూల్‌లో రెండో సెమిస్టర్ పాఠ్య పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. అలాగే గేట్ పుత్తూరులోని జెడ్పీహైస్కూల్‌లో కౌన్సిలర్ రాజేశ్వరి, రూరల్ మండలం గోపాలకృష్ణాపురంలో ఎంఈఓ తిరుమలరాజు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. మండలవ్యాప్తంగా అన్ని స్కూళ్లలో కూడా విద్యార్థులకు పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జయప్రకాష్, హెచ్‌ఎంలు వేములు, సుబ్బరాయన్, సీఆర్పీ జగ్గారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పుత్తూరు గోవిందపాలెంలో పాఠ్య పుస్తకాలు అందుకున్న విద్యార్థులు

నేతన్నల జీవితాల్లో వెలుగులు



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ నీలమేఘం

నగరి: నేతన్న నేస్తం పథకం ద్వారా బటన్‌నొక్కి నగదు జమ చేయడానికి వెంకటగిరిలో నిర్వహించే రాష్ట్రస్థాయి కార్యక్రమానికి హాజరయ్యేందుకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి ఆయనకు నేత కార్మికుల తరపున కృతజ్ఞతలు తెలిపినట్లు శనివారం మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం తెలిపారు. నగరి నియోజకవర్గంలో నేతను ఆధారపడి జీవిస్తున్నవారు ఎక్కువగా ఉన్నారని, తాను కూడా ఆ సామాజికవర్గానికి చెందిన వాడినే అన్నారు. చేనేతల ఉన్నతి కోసం వైఎస్సార్ నేతన్న నేస్తం ద్వారా ఏటా రూ.24 వేలు అందించడంతో పాటు 50 ఏళ్ల వయస్సు పైబడిన వారికి చేనేత పెన్షన్లు అందిస్తున్నారని, బ్యాంకుల ద్వారా వృత్తి అభివృద్ధికి రుణాలు, సబ్సిడీపై ఆధునిక యంత్రాలు అందజేస్తూ, షెడ్ల నిర్మాణానికి సహకారం అందిస్తున్నారని తెలిపారు. మరమగ్గ కార్మికుల కోసం పెద్దఎత్తున ప్రభుత్వ పాఠశాలల యూనిఫాం ఆర్డర్లు ఇచ్చారని, నేత సామాజిక వర్గానికి చెందిన తనకు మున్సిపల్ చైర్మన్‌గా పదవి అందించారని, ఇలా నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని నేతన్నల తరపున సీఎం జగన్‌మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

అదనపు బస్సులు ఏర్పాటు చేయండి



బస్సు ఆపేయడంతో కండక్టర్‌ను నిలదీస్తున్న విద్యార్థులు

పుత్తూరు రూరల్: పుత్తూరు సత్యవేడు మార్గంలో అదనంగా రెండు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి మహేష్ కోరారు. శనివారం సాయంత్రం తిరుపతి నుంచి సత్యవేడు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో పుత్తూరులో విద్యార్థులు చాలామంది ఎక్కారు. సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఎక్కడంతో నారాయణవనం రోడ్డులో బస్సు ఆపేశారు. కొందరు దిగితే కానీ బస్సు నడపడానికి వీలుకాదని డ్రైవర్, కండక్టర్ తేల్చి చెప్పారు. దీంతో విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. సంఘటనా స్థలానికి చేరుకున్న సీపీఐ నాయకులు మాట్లాడుతూ ప్రతిరోజూ విద్యార్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. విద్యార్థుల సౌకర్యార్థం పుత్తూరు ఆర్టీసీ డిపో వారు సత్యవేడు మార్గంలో అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు.

సంక్షేమ ప్రదాత సీఎం జగనన్న



ధ్రువీకరణ పత్రాలు అందుకున్న లబ్ధిదారులతో అధికారులు

పాలసముద్రం: ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన తెచ్చి ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, మండల కన్వీనర్ తులసిరామ్ యాదవ్, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ శివప్రకాష్ రాజు అన్నారు. శనివారం తిరుమలరాజుపురం గ్రామ సచివాలయ పరిధిలో సర్పంచ్ జీవిత, ఎంపీటీసీ కుప్పమ్మ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష జరిగింది. అయితే మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం కావడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేసి అందరికీ పంచారు. కార్యక్రమంలో రైతు భరోసా చైర్మన్ పోలయ్య, ఎంపీడీఓ ప్రేమ్‌రాజ్‌కుమార్, తహసీల్దార్ బాబు, హౌసింగ్ ఏఈ దాము, మండల విస్తరణాధికారి రమేష్, పంచాయతీ కార్యదర్శి ధరణి, ఏఓ డిల్లీబాబు, ఐకేపీ ఏపీఎం ఫరీద్‌మస్తాన్, నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



జగనన్న సురక్ష విజయవంతం కావడంతో కేక్ కట్ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

డిజిటల్ అసిస్టెంట్‌ను బదిలీ చేయండి



ఎంపీడీఓ నీలకంఠేశ్వరరెడ్డికి ఫిర్యాదు చేసిన ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు

పెనుమూరు(చిత్తూరు అగ్రికల్చర్): రైతుల మధ్య భూతగాదాలు సృష్టిస్తున్న చిన్నమరెడ్డికండ్రిగ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ మోహన్‌కుమార్‌ను బదిలీ చేయాలని గంగుపల్లె పంచాయతీ సన్యాసిపల్లె గ్రామస్తులు శనివారం ఎంపీడీఓ నీలకంఠేశ్వరరెడ్డికి వినతి చేశారు. గతంలో ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా ఉన్న ఆయన సచివాలయ ఉద్యోగిగా ఉత్తీర్ణత సాధించాడన్నారు. సచివాలయ ఉద్యోగి అయిన తర్వాత 6 ఎకరాల ప్రభుత్వ భూమి పట్టా చేసుకున్నాడని ఆరోపించారు. రెవెన్యూ రికార్డులు సంపాదించి రైతుల మధ్య భూతగాదాలు సృష్టిస్తున్నాడని వాపోయారు. ప్రభుత్వ భూముల వివరాలు తెలుసుకుని గ్రామస్తుల మధ్య గొడవలు పెడుతున్నాడని అభియోగించారు. ఇతనిపై పోలీసు, రెవెన్యూ, మండల అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేశామన్నారు. ఏప్రిల్‌లో గతంలో ఉన్న ఎంపీడీఓ గ్రామానికి వచ్చి విచారణ చేసినా ఎటువంటి మార్పు లేదన్నారు. డిజిటల్ అసిస్టెంట్‌ను మార్చకపోతే కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తామని వివరించారు. కార్యక్రమంలో గంగుపల్లె సర్పంచ్ అరుణ, ఎంపీటీసీ కుసుమకుమారి, మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీపీఐ కార్యాలయం ప్రారంభం

- సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ



మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

నగరి: ఉద్యమాలతో ప్రజలకు అండగా నిలిచిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. శనివారం నగరి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయాన్ని నగరి నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి ఉపయోగించుకోవడంతో పాటు అట్టడుగు బడుగు, బలహీన వర్గాల వారు చిన్నపాటి ఫంక్షన్లు జరుపుకోవడానికి పార్టీ కార్యాలయం ఉపయోగపడే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. మొన్న మణిపూర్‌లో జరిగిన సంఘటనతో మోదీ ప్రభుత్వం తల దించుకోవాలని విమర్శించారు. నూతన కార్యాలయానికి కామ్రేడ్ వసుమతిదేవి భవనంగా నామకరణం చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు ఎర్రజెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు, తిరుపతి జిల్లా కార్యదర్శి మురళి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, శ్రీరాములు, నగరి, తిరుపతి, చిత్తూరు, పుత్తూరు నియోజకవర్గాల కార్యదర్శులు కోదండయ్య, గోపీనాథ్, మహేష్, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి చిరునామా జగనన్న

- ప్రతిపక్షాల పాలిట సింహస్వప్నం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి
- రాక్షస పాలనకు ఆద్యుడు చంద్రబాబు
- పథకాలు అందరికీ అందాలన్నదే మా ధ్యేయం
- ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి



పథకాల లబ్ధిని అడిగి తెలుసుకుంటున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

వెదురుకుప్పం: సంక్షేమానికి చిరునామా.. ప్రతిపక్షాల పాలిట సింహస్వప్నం సీఎం జగనన్న అని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. శనివారం మధ్యాహ్నం మండలంలోని కొమరగుంట గ్రామ సచివాలయ పరిధిలోని జీటీ కండ్రిగ, ఇనాం కొత్తూరు, అయ్యన్నగారిపల్లె, ఆదిఆంధ్రవాడ, దామరకుప్పం గ్రామాల్లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సంక్షేమ పథకాల లబ్ధి, ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిలోనూ జగనన్న నవరత్నాలు నవశకానికి నాంది పలుకుతున్నాయని చెప్పారు. అయితే రాక్షస పాలనకు ఆజ్యం పోసేది మాత్రం చంద్రబాబు అనే ఆరోపించారు. కానీ జగనన్న సీఎం అయ్యాక అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందాలన్నదే అభిమతమన్నారు. ఇలాంటి సుపరిపాలన అందిస్తున్న జగనన్నకు మనం ఇచ్చే కానుక ఏదంటే ఆయనకు తోడుగా నిలబడడమే కర్తవ్యం కావాలన్నారు. అంతకుముందు ఆర్టీసీ డ్రైవర్ చిరంజీవి రెడ్డి మంత్రి నారాయణస్వామికి ఘన స్వాగతం పలికారు. వర్షంలోనూ ఆయన ప్రజలతో మమేకమయ్యారు.

మౌలిక వసతులు కల్పించండి..

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని మంత్రి నారాయణస్వామి అధికారులను ఆదేశించారు. ఇళ్లు లేని వారిని గుర్తించి ఇళ్లు మంజూరు చేయాలన్నారు. గ్రామాల్లో అవసరమైన చోట సిమెంటు రోడ్డు నిర్మాణాలు, డ్రైనేజీ చేపట్టాలన్నారు. శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ సత్యనారాయణను ఆదేశించారు. తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రోడ్డు నిర్మాణాలను చేపట్టాలని పీఆర్ ఏఈ మురళిని కోరారు. వెలుగు ద్వారా పేదలకు రుణాలు అందించి ఆర్థికవృద్ధికి తోడ్పాటు అందించాలని ఏపీఎంను ఆదేశించారు. ఇనాంకొత్తూరు, ఇనాంకొత్తూరు దళితవాడలో ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుకుమార్, ఎంపీటీసీ మునీంద్రారెడ్డి, సర్పంచ్‌లు దాక్షాయణి, మమత, ఎంపీడీఓ సుధాకరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేముందర్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుకత కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, మాజీ ఎంపీపీలు అరుణ, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు రామయ్య, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు శివాజీ, వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలార్ ప్రకాష్, మాజీ సింగిల్‌విండో డైరెక్టర్ బీమశంకర్‌రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ధనుంజయరెడ్డి, బూత్ కమిటీ నియోజకవర్గ కన్వీనర్ నారాయణ రెడ్డి, నాయకులు మునిరత్నం రెడ్డి, గురవారెడ్డి, రోశిరెడ్డి, గోవిందరెడ్డి, రాణెమ్మ, కేశవ రెడ్డి, సచివాలయ కన్వీనర్లు జగదీశ్‌రెడ్డి, వెంకటేశ్, నరేష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సురేంద్ర, బొజ్జారెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందన్, డీడీఓ కుమార్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

బాబు పాలన అంతా వంచించడమే..!



మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

వెదురుకుప్పం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మనసులో నుంచి ఏ ఆలోచన వచ్చినా అది కేవలం పేదల సంక్షేమం కోసమే అని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఏపని చేసినా అది కేవలం భూకబ్జాలు, పెత్తందార్ల ప్రయోజనాల కోసమేనని విమర్శించారు. చంద్రబాబు ఆలోచనలు పేద ప్రజలకు శాపంగా మారాయని చెప్పారు. ఆయన పాలన అంతా కూడా నమ్మిన వారిని వెన్నుపోటు పొడవడం.. ఓట్లేసి గెలిపించిన ప్రజలను వంచించడం తప్ప మరేమీ లేదన్నారు. బీసీ ఓట్లతో అధికారాన్ని పొందిన ఇదే చంద్రబాబు, ఎప్పుడైనా బీసీలకు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నామినేటెడ్ పదవులు ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. మీకు మేలు జరిగితే నన్ను ఆశీర్వదించండి లేకుంటే వద్దు అన్న ముఖ్యమంత్రి ప్రపంచ చరిత్రలో ఎవరైనా ఉన్నారు అంటే అది ఒక్క జగనన్నే అని హితవు పలికారు.

జగనన్న సురక్ష ఓ వరం




నగరి: సర్టిఫికెట్లు అందుకున్న వారితో రామ్‌ప్రసాద్ రెడ్డి, సమావేశానికి హాజరైన జనం

నగరి: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష ప్రభుత్వం ఇచ్చిన వరమని మంత్రి ఆర్‌కే రోజా సోదరుడు రామ్‌ప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మిట్టపాలెం, మేళపట్టు సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 529 మంది లబ్ధిదారులకు ఉచితంగా సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పొందేందుకు అర్హత ఉన్నప్పటికీ సరైన ధ్రువీకరణ పత్రాలు లేక పథకాలు పొందలేని వారికి జగనన్న సురక్ష ఒక వరమన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వాసు, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ లీలామాధవి, ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీ కన్నియప్ప, డిల్లీబాబు, ఆర్బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ హరి, సుదర్శన నాయుడు, సర్పంచ్‌లు పరంధామన్, దేవి, డింపుల్, ఎంపీటీసీ ఏసు, నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పుత్తూరులో..



కేబీఆర్‌పురంలో మాట్లాడుతున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

పుత్తూరు రూరల్: కుల, మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడానికి అమలు చేస్తున్న జగనన్న సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి తెలిపారు. శనివారం పుత్తూరు రూరల్ మండలం కేబీఆర్‌పురంలో జగనన్న సురక్ష శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని ప్రతి లబ్ధిదారుడికి చేరువ చేస్తున్న వలంటీర్ల వ్యవస్థ అని చాలా గొప్పదన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న వలంటీర్లను సంఘవిద్రోహశక్తులతో సంబంధాలు ఉన్నాయని జనసేన పార్టీ అధ్యక్షుడు మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ఆకాశంపై ఉమ్మితే అది వారిపైనే పడుతుందన్న విషయాన్ని గుర్తించాలని హితవు పలికారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పరమేశ్వరస్వామి, ఎంపీడీఓ ఇందిర, ఎంపీపీ మునివేలు, వైస్ ఎంపీపీ విమల, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, సర్పంచ్ జానకి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం

నిండ్ర: ప్రభుత్వం చేపడుతున్న జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని మంత్రి రోజా సోదరుడు రాంప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నెట్టేరి గ్రామ సచివాలయ పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ సమస్యలను జగనన్న సురక్ష కార్యక్రమంలో పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దీప, ఎంపీడీఓ అరుణ, తహసీల్దార్ అమరేంద్రబాబు, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం కార్యదర్శి శ్యామ్‌లాల్, వైస్ ఎంపీపీ శుభ, మండల సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి సతీష్‌కుమార్, నాయకులు దామోదరం, దుర్గ తదితరులు పాల్గొన్నారు.